అమ్మవారి సేవలో మంత్రి రోజా

తిరుచానూరు,ఆగస్టు 18 ప్రభాతవార్త:

తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మ వారిని గురువారం రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక శాఖా మంత్రి ఆర్కే.రోజా దర్శించుకున్నారు. వీరికి ఆలయం వద్ద ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం,సూపరింటెండెంట్ శేషగిరిలు ఘన స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.దర్శనానంతరం మంత్రికి ఆశీర్వాద మండపం వద్ద వేదాశీర్వచనంతో పాటు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

నేడు ఆలయంలో గోకులాష్టమి

–రేపు ఉట్లోత్సవం

తిరుమల,ఆగస్టు 18ప్రభాతవార్తప్రతినిధి:
ద్వాపరయుగంలో శ్రీకృష్ణభగవానుడే కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించినట్లు విశ్వాసంతో ప్రతి ఏడాది తిరుమలలో శ్రీకృష్ణజన్మాష్టమి, ఉట్లోత్సవం వేడుకలను సంప్రదాయంగా జరుపుకుంటారు. నేటి ఉదయం ఆలయంలోపల బంగారువాకిలి ముఖమండపంలో రాత్రి 7గంటల నుంచి 9వరకు గోకులాష్టమి ఆస్థానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఉదయం గోగర్భండ్యామ్ వద్ద వున్న ఉద్యానవనంలోని కాళీయ మర్దిని శ్రీకృష్ణుని విగ్రహానికి విశేష అభిషేకాలు, పూజలు అర్చకులు నిర్వహిస్తారు. శనివారం తిరుమలకొండపై ఆలయ మాఢవీధుల్లో ఉట్లోత్సవం వేడుకగా జరుపుకుంటారు.

ఇంటింటికే జలధార ఎప్పటికో!

నత్తనడకన జల జీవన్ మిషన్ పనులు

శాశ్వత పరిష్కారం కోసం:

ప్రజల కన్నీటి వెతలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. శాశ్వత పరిష్కారం చూడాలని జల జీవన్ మిషన్ పథకానికి రెండేళ్ల కిందట శ్రీకారం చుట్టారు. ప్రతి గడపకు కుళాయి కనెక్షను ఇవ్వాలని రూపకల్పన చేశారు. రాష్ట్ర ఉన్నతాధికారులు ఈపనులు రెండు రకాలుగా విభజన చేశారు. పని విలువ రూ 5లక్షల లోపు ఉంటే నామినేషన్ పద్ధతిలో ఇవ్వాలని ముందుకొచ్చారు. రూ 5లక్షల పైగా ఉంటే టెండరు పలిచి గుత్తేదారులకు అప్పగించాలని నిర్ణయించారు. ప్రతి ఇంటికి 2024 లోపు రక్షిత నీటి సరఫరా కోసం కుళాయి అమర్చాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. కోట మండలంలో కొక్కుపాడు, కోట, తిన్నేలపూడి, గూడలి, నెల్లూరు పల్లి కొత్తపాళెం గ్రామాల్లో ఈ పనులు జరుగుతున్నాయి. అవి నత్తనడకన జరుగుతున్నాయిని విమర్శలు లేకపోలేదు. నామినేషన్ విధానంలో మంజూరైన పనులు చేయడానికి ఆయా ప్రాంతల్లో నాయకులు, గుత్తేదారులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. మెటారు, పంపులు స్లార్టర్లు, గొట్టాలు, ఇతర సామగ్రి ధరలు యంత్రాలు అద్దె కూలీల వేతనాలు అంచనాలు సమయంలో కంటే బాగా పెరిగాయి. పనులు చేసినా సకాలంలో బిల్లు చెల్లించడలేదని ఆరోపణలు సైతం ఉన్నాయి.దీని కారణంగా చాల చోట్ల వేనకడగు వేస్తున్నారు.

ఎఇ వివరణ:

జల జీవన్ పథకంలో రూ లక్షల విలువ లోపు ఉంటే నామినేషన్ విధానంలో పనులు అప్పగించారని. కొంత మందికి బిల్లులు కావడం లేదని ఆరోపణలపై ఎఇ హేమంత్ కుమార్‌ను ప్రభాతవార్త వివరణ అడగగా బిల్లుల సమస్య లేదని, పనులు పూర్తి అయిన వెంటనే బిల్లులును ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు.

కోట,ఆగస్టు 18 ప్రభాతవార్త

ఇంటింటికి సురక్షిత నీరుందించాలన్న సంకల్పంతో జిల జీవన్ మిషన్ పథకానికి కేంద్ర ప్రభుత్వం రెండేళ్ల కిందట శ్రీకారం చుట్టింది. క్షేత్ర స్థాయిలో పురోగతి ఆశించిన స్థాయిలో కనిపించడంలేదు. పనులు చేసినా గత్తేదారులకు సకాలంలో బిల్లులు చెల్లించడంలేదు.దీంతో పనులు నత్తనడకన జరుగుతున్నాయి.గ్రామీణ ప్రాంతాల్లో ఒక మనిషికి రోజుకు సగటును 55 లీటర్లు నీరు అవసరం.ఎన్నీ స్కీమ్‌లను ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పల్లె ప్రజలకు కన్నీళ్లు తప్పడంలేదు. వేసవి వస్తే బిందెడు నీటి కోసం గంటల తరబడి ఎదురు చూడాల్సిన దయనీయ పరిస్థితి నెలకొంది.

భారత ప్రధాన న్యాయమూర్తికి ఘనస్వాగతం

విమానాశ్రయం నుండి వెలుపలకు వస్తున్న భారతప్రధాన న్యాయమూర్తి

రేణిగుంట ఆగస్టు 18 ప్రభాతవార్త

భారతప్రధానన్యాయమూర్తి ఎన్.వెంకటరమణకు రేణిగుంట విమానాశ్రయంలో గురువారం రాత్రి అపూర్వ స్వాగతం లభించింది. తిరుపతి జిల్లాలో 2రోజుల పర్యటన నిమిత్తం రేణిగుంట చేరుకున్న ఆయనకు విమానాశ్రయంలో జిల్లాకలెక్టర్ వెంకటరమణారెడ్డి, టీటీడీ ఈవో ధర్మారెడ్డి, ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్‌హైకోర్టు న్యాయమూర్తులు రవీంద్రబాబు, వెంకటరమణ, విజయలక్ష్మి, తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తులు లలితకనిగేటి, చిత్తూరుజిల్లా ప్రిన్సిపల్ జడ్జి భీమ్‌రావు, తిరుపతి ఏడీజే ప్రోటోకాల్ జస్టిస్ వీర్రాజు, తిరుపతి ఎమ్మెల్యే భూమనకరుణాకర్‌రెడ్డి, ఎయిర్‌పోర్ట్ చీఫ్‌సెక్యూరిటీ ఆఫీసర్ రాజశేఖర్‌రెడ్డి, డిప్యూటీకమాండర్ శుక్లా, శ్రీకాళహస్తి ఆర్డీవో రామారావు, రేణిగుంట తహశీల్దారు శివప్రసాద్, తదితరులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన తిరుమల బయల్దేరివెళ్లారు.

తిరుమలలో భారత ప్రధాన న్యాయమూర్తికి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలుకుతున్న టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి

షెడ్యూల్డ్ కులాల సంక్షేమం కోసం అండగా ఉంటాం

ఇంద్రసేనయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ ప్రసాద్

ఎస్సీ కమిషన్ చైర్మన్

పుత్తూరురూరల్, ఆగస్టు 18 ప్రభాతవార్త:
షెడ్యూల్డ్ కులాల సంక్షేమం కోసం రాష్ట్ర ఎస్‌సీ కమీషన్ అండగా ఉంటుందని రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ విక్టరీ ప్రసాద్ అన్నారు. గురువారం పుత్తూరు మండలంలోని టీఆర్ కండ్రిగ కాలనీలో ఎస్సీ కమీషన్ చైర్మన్ పాల్గొని పర్యటించారు. అలాగే పుత్తూరు మండలం తడుకు పంచాయతీ టీఆర్ కండ్రిగ ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న ఇంద్రసేనయ్య కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఎస్సీ కమీషన్ చైర్మన్ మాట్లాడుతూ ఇంద్రసేనయ్య సంఘటన రాష్ట్ర ఎస్సీ కమీషన్ దృష్టికి రావడం వలన స్వయంగా వచ్చి కుటుంబాన్ని పరామర్శించారు. ఇంద్రసేనయ్య(50) నాటు సారా కాస్తున్నాడు అనే నెపంతో జనవరిలో అరెస్టు చేసి విడుదల చేయడం, మళ్లీ సారా కావస్తున్నాడని అనుమానంతో ఆగస్టు 2న పోలీసులు అరెస్టు చేయడం, అతన్ని విచక్షణ రహితంగా కొట్టడం జరిగిందని తెలిపారు. అదే రోజు ఇంద్రసేనయ్య ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ ఆకస్మాత్తుగా మరణించడం, ఇంద్రసేనయ్య పోస్టుమార్టం రిపోర్టులపై అనుమానాస్పదంగా ఉన్నాయని అందుకే క్షేత్ర స్థాయిలో పర్యటించి విచారణ చేస్తున్నానని అన్నారు. ఈ విచారణలో బాధ్యులుగా పుత్తూరు ఎస్ఐ నాగరాజు తేలితే వారి మీద చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, షెడ్యూల్డ్ కులాల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్సీ కమీషన్‌ను నియమించడం జరిగిందని వారి మీద చిన్న చూపు తగదన్నారు. ఈ సంఘటనకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఇంద్రసేనయ్య కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తానని హామా ఇచ్చారు. అనంతరం సీపీఎం ఆధ్వర్యంలో దళితవాడలోని సమస్యలను పరిష్కరించాలని ఆయనకు వినతిపత్రం సీపీఎం కార్యదర్శి వెంకటేష్, నందయ్య, సుబ్రహ్మణ్యంలు వినతిపత్రం అందజేశారు. చైర్మన్ పర్యటనలో జిల్లా ఎస్సీ సంక్షేమం, సాధికారత అధికారి చిన్నయ్య, తహసీల్దార్ సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి శ్రీనివాసులు, రేణిగుంట డీఎస్పీ జయచంద్ర, స్పెషల్ ఎన్ఫోర్మెంట్ బ్యూరో ఈశ్వరయ్య, గ్రామ సర్పంచ్ వెంకటేశులు, సంఘం నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధే సిఎం జగన్ లక్ష్యం

రాష్ట్ర పర్యాటకశాఖా మంత్రి ఆర్‌కె రోజా

అత్తిమాంబాకం గ్రామంలో సిమెంట్‌రోడ్డుకి భూమి పూజ చేస్తున్న మంత్రి రోజా

నిండ్ర,ఆగష్టు 18 ప్రభాతవార్త :
రాష్ట్రంలోని గ్రామాలను అభివృద్ధి చేయడమే వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని రాష్ట్ర పర్యాటకశాఖా మంత్రి ఆర్‌కె రోజా తెలిపారు.గురువారం మండలంలోని జియన్ కండ్రిగ పంచాయితీలోని ఆలపాకం గ్రామంలో 15లక్షల రుపాయిల విలువ కలిగిన అంగన్‌వాడి భవనానికి భూమి పూజ,అత్తిమాంబాకం గ్రామంలో 7లక్షల రుపాయిలు విలువ కలిగిన సిమెంట్ రోడ్డుకి భూమిపూజ రాష్ట్ర పర్యాటకశాఖా మంత్రివర్యులు ఆర్‌కె రోజా చేతుల మీదగా చేసారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయ పరిధిలో సచివాలయాలు,ఆర్‌బికె భవనం,వైయస్‌ఆర్ క్లినిక్,గ్రంధాలయాలు నిర్మించడం జరిగిందని తెలిపారు.వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో పేద ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలలో 95శాతం వాటిని అమలు పరిచినారని అన్నారు.రాష్ట్రంలో అనేక పరిశ్రమలు వేలకోట్లు పెట్టుబడి పెట్టడానికి పారిశ్రామిక వేత్తలు ఆహ్వానిస్తున్నారని తెలిపారు.కెఆర్ పాలెం దళితవాడకు చెందిన ఎయంసి డైరెక్టర్ దామోధరం కుటుంబాన్ని మంత్రివర్యులు ఆర్‌కె రోజా పరామర్శించినారు.ఈకార్యక్రమంలో యంపిపి దీపాజలంధర్‌రాజు,యంపిడిఓ అరుణ,తహాశీల్దారు అమరేంద్రబాబు,పంచాయితీరాజ్ ఎఇ వీరభద్రం,వెలుగు ఎపియం చంద్రకళ,సింగల్‌విండో ర్మన్ మునికృష్ణారెడ్డి,వైకాపా రాష్ట్ర యువజన కార్యదర్శి శ్యామ్‌లాల్,నాయకులు సంపత్‌కుమార్, వేంకటేశ్వరరెడ్డి,కిష్టయ్య, వీరయ్యనాయుడు, బాబురెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

యాప్ వివాదం .. ఉపాధ్యాయ సంఘాలతో

మంత్రి చర్చలు విఫలం

కోట,ఆగస్టు 18 ప్రభాతవార్త

ముఖ ఆధారిత హాజరు యూప్‌ను తీవ్రగా వ్యతిరేకిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నేలతో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యానారాయణ జరిపిన చర్చలు విఫలమయ్యాయని కోట మండల యూటిఎఫ్ ప్రధాన కార్యదర్శి, మువ్వల మనోహర్ చెప్పారు. ఆయన గురువారం కోటలో విలేకర్లుతో మాట్లాడుతూ గత మూడు రోజులుగా యూప్ డౌన్ లోడ్‌ను వ్యతిరేకిస్తూ వివిధ రూపాల్లో ఉపాధ్యాయులు నిరశన తెలపు తున్నారని చెప్పారు. విద్యాశాఖ కమిషనర్ వద్ద చర్చలు విఫలమవటంతో ఉపాధ్యాయ సంఘాలను మంత్రి చర్చలకు ఆహ్వానించారని పేర్కొన్నారు. సొంత ఫోన్లు ముఖ ఆధారిత హజరు యూప్‌ను ఒప్పకునేది లేదని తమ సంఘ నాయకులు స్పష్టం చేశారని చెప్పారు.

ప్రియురాలి మృతితో ప్రియుడు ఆత్మహత్య

మృతి చెందిన మారప్ప, వనజ

చిల్లకూరు ఆగష్టు 18 ప్రభాతవార్త

మండలంలోని తమ్మినపట్టణం గిరిజన కాలనీలో గురువారం వనజా (14),మారప్ప (20) అనే ప్రేమజంట ఆత్మహత్య చేసుకొని మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం కొయ్య గ్రామంలోని గిరిజన కాలనీకి చెందిన వనజా నారప్పలు గత కొద్ది రోజుల నుండి ప్రేమించుకుంటూ తమ్మినపట్టణం గ్రామంలో బంధువుల ఇంటికి వచ్చి ఉంటున్నారు. అయితే వనజా అనే మైనర్ బాలికకు వారం రోజుల నుండి జ్వరంతో బాధపడుతూ గురువారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మారప్ప మనస్థాపానికి గురై తమ్మినపట్టణం గ్రామ సమీపంలో ఉన్న ఓ కెనాల్ వద్ద పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయాన్ని విఆర్ఓ బాలాజి ఎస్ఐ సుధాకర్‌రెడ్డికి సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉష్ణోగ్రతలు
18/8/2022

- తిరుపతి 35 డిగ్రీలు
- చిత్తూరు 37 డిగ్రీలు
- మదనపల్లి 31 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 37 డిగ్రీలు
- వెంకటగిరి 37 డిగ్రీలు
- గూడూరు 37 డిగ్రీలు

బంగారం ధరలు
18/8/2022

22 క్యారెట్స్ 1గ్రాము రూ. 4,838
24క్యారెట్స్ 1గ్రాము రూ.5,277

కోడిగ్రుడ్డ ధరలు
18/8/2022

కోడిగ్రుడ్డు :రూ.5.50
1 డజను: రూ.66.00

ఒంటరి మహిళలపై ఆగంతకుడు హల్‌చల్..!

గంగవరం, ఆగస్టు 18, ప్రభాతవార్త :
ఒంటరి మహిళలపై ఓ ఆగంతకుడు వరుస దాడులకు పాల్పడడంతో పాటు బంగారు నగలు అపహరించుకెళ్లి హల్ చల్ చేస్తున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది.బాధితుల కథనం మేరకు వివరాలిలా..కల్లుపల్లె పంచాయతీ మల్లేరు గ్రామానికి చెందిన ఆంజినేయులు భార్య సుభద్రమ్మ(55) గ్రామ సమీపంలోని కౌండిన్య వద్ద నివాసం ఉంటున్నారు.ఈ నేపథ్యంలో ఈ నెల 9న సాయంత్రం సుభద్రమ్మ ఇంటి వద్ద ఉండగా గుర్తుతెలియని వ్యక్తి ఇంటి వద్దకు వచ్చి తాగడానికి మంచినీళ్ళు అడిగాడు. దీంతో సుభద్రమ్మ ఇంట్లోకి వెళ్ళి నీళ్ళు తెచ్చి ఇస్తుండగా ఆగంతకుడు వెంటనే సుభద్రమ్మపై పిడిగుద్దులు గుప్పించి ఆమె మెడలోని బంగారు నగలు దోచుకొని ఆమెను ఇంట్లోకి నెట్టి తలుపు వేసుకొని పరారీ అయ్యాడు.మళ్ళీ బుధవారం అదే గ్రామానికి చెందిన పుష్ప(40) అనే మహిళ పొలం వద్ద ఉండగా ఆగంతకుడు ఆమెపై దాడి చేసి మెడలోని బంగారు చైను లాక్కొవడానికి ప్రయత్నించగా ఆమె గట్టిగా అరచి కేకలు వేయడంతో ఆగంతుకుడు పరారైనాడు.మరోసారి మళ్ళీ గురువారం ఉదయం అదే గ్రామానికి చెందిన కన్నమ్మ తన వ్యవసాయ పొలంలో పనులు చేస్తుండా ఆగంతుకుడు తిరిగి ఆమెపై దాడి చేసి నగలు దోచుకోవడానికి ప్రయత్నించగా ఆమె ప్రతిఘటించి కేకలు వేయడంతో చుట్టు పక్కల రైతులు రావడంతో ఆగంతుకుడు పరారీ అయ్యాడని తెలిపారు.దీని కన్నమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రధాన ఆలయం విమాన గోపురంపై కలశప్రతిష్ట చేస్తున్న అర్చకులు

వైభవంగా విమాన గోపుర స్వర్ణ కలశప్రతిష్ఠ

కాణిపాకం, ఆగస్టు 18 ప్రభాతవార్త:
సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న ప్రధాన ఆలయ చతుర్వేద హవన సహిత మహాకుంభాభిషేకం పూజల్లో భాగంగా న్లాగవరోజు గురువారం విమానగోపురం స్వర్ణ కలశప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈనెల 21న జరుగనున్న ఆలయ మహాకుంభాభిషేకంకు సంభందించి ఈనెల 15 నుండి ప్రధాన ఆలయంలోని అలంకార మండపంలో ఏర్పాటు చేసిన యాగశాలలో కుంభాభిషేకం పూజలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా నాల్గవరోజు గురువారం నూతన ఆలయ విమాన గోపురంపై స్వర్ణ కలశ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. యాగశాలలో పూజలందుకున్న అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ విమాన గోపురంపై ఉదయం 9-10 గంటల మధ్య అర్చకులు ప్రతిష్ట నిర్వహించి పూజలు చేశారు. అంతకు ముందు ఉదయం వేదపండితులచే చతుర్వేద పారాయణం, చతుర్వేదహవనం, లఘుపూర్ణాహుతి,నీరాజన మంత్రపుష్పములు కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే గణపతిపూజ, గ్రామ దేవతపూజ. గణపతిహోమం, లక్ష్మీహోమం, నవగ్రహహోమం, గోపూజ, ధనపూజ, నూతన స్థూపి, స్వర్ణ కలశప్రతిష్ట నిర్వహించారు. తిరిగి సాయంత్రం చతుర్వేద పారాయణం, చతుర్వేదహవనం, లఘుపూర్ణాహుతి, కలశారాధన, నీరాజన మంత్రపుష్పములు, గణపతిపూజ, పుణ్యాహావాచనం, మృత్సంగ్రహణం, అంకరార్పణ, రక్షబంధనము పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ పునర్నిర్మాణ దాతలు గాయత్రీదేవి, ఐకా రవి, జానకి, గుత్తికొండ శ్రీనివాస్, పద్మజ, గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ దంపతులు ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఈఈ వెంకట నారాయణ, కాంట్రాక్టర్ శ్రీధర్‌రెడ్డి, ఏసీ కస్తూరి,ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డిలతో పాటు వేదపండితులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు తెచ్చిన పరిశ్రమలను జగన్ తెచ్చినట్లు ప్రచారం

- ఉన్న పరిశ్రమలను వెళ్లగొట్టడం తప్ప చేసింది శూన్యం - తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి వరుణ్‌కుమార్

చిత్తూరురూరల్, ఆగస్టు 18 ప్రభాతవార్త:

ఉన్న పరిశ్రమలను వెళ్లగొట్టడం తప్ప మూడేళ్లలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చేసిందేమి లేదన్న తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి వరుణ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా టిడిపి కార్యాలయంలో ఆయన ఎమ్మెల్సీ రాజసింహులుతో కలసి విలేకరుల సమావేశం ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఐదవ స్థానంలో వున్న ప్రముఖ కంపెనీని ఏపికి తెచ్చామని సిఎం జగన్ చెప్పడం హాస్యాస్పదంగా వుందన్నారు. ఈ కంపెనీతో చర్చలు జరిపింది టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు

కాదా అని ప్రశ్నించారు. 2018లో అపోలో టైర్స్‌తో ఒప్పందం కుదుర్చుకొని2020లో రాష్ట్రానికి తీసుకొచ్చింది చంద్రబాబునాయుడు అని గుర్తుచేసారు. పరిశ్రమలకు పూర్తి ప్రోత్సాహం ఇచ్చామని ప్రభుత్వం బడాయిలు పలుకుతోందనీ, ప్రభుత్వ ప్రోత్సహకాలు ఇవ్వకుండా భూసేకరణపై ఆంక్షలు విధిస్తూ నానా విధాలుగా యువతను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. కియా సంస్థకు నిలువ నీడలేకుండా చేసి వాటి అనుబంధ సంస్థలు వేరే రాష్ట్రానికి తరలి వెళ్లేలా చేసింది వైకాపా ప్రభుత్వం కాదా అని సూటిగా ప్రశ్నించారు. పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వకపోగా తెలుగుదేశం హయాంలో తెచ్చినవాటినితామే తెచ్చామని చెప్పడం వైకాపా ప్రభుత్వ దిగజారుడు రాజకీయాలకు నిదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దొరబాబుతో పాటు జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజు, క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తగిలి అసిస్టెంట్ లైన్‌మేన్‌కు గాయాలు

పెద్దపంజాణి ఆగష్టు18 ప్రభాతవార్త :

విద్యుత్ షాక్ తగిలి అసిస్టెంట్ లైన్‌మేన్ తీవ్రంగా గాయపడిన సంఘటన పెద్దపంజాణి మండలంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. లింగాపురం పంచాయతీ అసిస్టెంట్ లైన్‌మేన్ బి.చంద్రప్ప విధుల నిర్వహణలో భాగంగా లింగాపురం పంచాయతీ మట్టిగానిపల్లి వద్ద ఓ రైతుకు చెందిన వ్యవసాయ ట్రాన్స్‌ఫారంకు ఎగ్స్‌ఫీజులు వేసేందుకు సాయంత్రం ట్రాన్స్‌ఫామ్ ఎక్కాడు. అయితే ఎక్కిన ట్రాన్స్‌ఫారంకు సంబంధించిన ఎల్.సి తీసుకోకుండా వేరే ట్రాన్స్‌ఫారంకు సంబందించిన ఎల్.సి తీసుకున్నారు. అయితే ఆయన ఎక్కిన ట్రాన్స్‌ఫారంలో విద్యుత్ ఉండటంతో షాక్ తగిలి ట్రాన్స్‌ఫారం నుండి క్రిందకు పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. సంఘటన గమనించిన స్థానికులు ఆయనను పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరిలించారు.కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం వేలూరు చెందిన ఓ ప్రవేటు ఆసుపత్రికి తరలించారు.

ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తులు

శాంతిపురం, ఆగస్టు 18 ప్రభాతవార్త

శాంతిపురం ప్రభుత్వ ఐటిఐలో రెండో దఫా ప్రవేశాలకు అర్హులైన వారు ఈనెల 24వతేది లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ నగేష్ కోరారు. ఏడాది కోర్సుల్లో మెకానికల్ డీజిల్, వెల్డర్, రెండేళ్ల కోర్సుల్లో డ్రాఫ్ట్‌మెన్ సివిల్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మెషినిస్ట్, టర్నర్ ట్రేడులు ఉన్నాయన్నారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో 29న శాంతిపురంలో కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎమ్మెల్యేచే కుంభాభిషేకం ఏర్పాట్లు పరిశీలన

కాణిపాకం, ఆగస్టు 18 ప్రభాతవార్త:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో ఈనెల 21న జరుగనున్న ప్రధాన ఆలయ చతుర్వేద హవన సహిత మహాకుంభాభిషేకం సందర్భంగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం దేవస్థానం వద్ద చేపట్టిన ఏర్పాట్లును పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు గురువారం పరిశీలించారు. దేవస్థానంలో ఈనెల 21న ప్రధాన ఆలయ మహా కుంభాభిషేకంను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. ఈఏర్పాట్లును ఎమ్మెల్యే బాబు పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఈఈ వెంకట నారాయణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పరమహంస యోగానందలో ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు

శాంతిపురం, ఆగస్టు 18 ప్రభాతవార్త

శ్రీకృష్ణాష్టమి సందర్భంగా పరమహంస యోగనంద విద్యాలయంలో ఫ్యాన్సీ డ్రెస్ పోటీలను నిర్వహించారు. విద్యార్థులు రాధాకృష్ణుల వేషధారణలో అలరించారు. జాయింట్ కరస్పాండెంట్ రాధాకృష్ణ, ప్రిన్సిపాల్ ఆజాద్ హుసేన్‌లు జన్మాష్టమి ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణార్జున ఆలయంలో విశేష పూజలు

కుప్పం, ఆగస్టు 18 ప్రభాతవార్త

శ్రీకృష్ణాష్టమి సందర్భంగా స్థానిక హెచ్‌పి రోడ్‌లోని శ్రీకృష్ణార్జున ఆలయంలో గురువారం విశేష పూజలు నిర్వహించారు. స్వామివారిని ఈసందర్భంగా ప్రత్యేకంగా అలంకరించారు. శుక్రవారం సైతం ఆలయంలో ప్రత్యేక పూజలు, వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త బిఎం దయానిధి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

సభ్యత్వ నమోదు లక్ష్యం పూర్తి చేయాలి

- చంద్రబాబు కార్యదర్శి మనోహర్

రామకుప్పం, ఆగస్టు 18 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు లక్ష్యాలు పూర్తి చేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని చంద్రబాబు కార్యదర్శి మనోహర్ పేర్కొన్నారు. గురువారం జరిగిన దేశం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు సభ్యత్వాల్లో రామకుప్పం మండలం టాప్‌లో ఉందని ఇంకా మిగిలిన సభ్యత్వాలు పూర్తి చేయాలన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు ఆనందరెడ్డి, మాజీ అధ్యక్షుడు ఆంజనేయరెడ్డి మాట్లాడుతూ సభ్యత్వ నమోదుపై కార్యకర్తలు, ప్రజలు, మహిళలు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారన్నారు. కార్యక్రమంలో నేతలు నరసింహులు, గంట్లగౌడు, పట్ర నారాయణ, పివి సీతాపతి, టివి రవి, నాగభూషణ్, జేయి, కృష్ణానాయక్, పద్మనాభరెడ్డి, నియాజ్ బాషా, వెంకటాచలం, విశ్వనాథ్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

ఓపెన్ యూనివర్శిటీ డిగ్రీ అడ్మిషన్ల గడువు పొడిగింపు

చిత్తూరురూరల్, ఆగస్టు 18 ప్రభాతవార్త:

డా.బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ బి.ఏ, బికాం, బియస్సీ కోర్సులలో చేరుటకు ఇంటర్ రెగ్యులర్/ ఐటిఐ/పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి యూనివర్శిటీ అధికారులు ఈనెల 30వ తేదివరకు గడువు పొడిగించినట్లు కోఆర్డినేటర్ డా. సి. మీరాసాహెబ్ ఒక ప్రకటనలోతెలిపారు.ఇతరవివరాలకుసెల్‌నెం.7382929664,9573607925,వెబ్‌సైట్www.braouo nline.inను సంప్రదించాలని కోరారు.

తహశీల్దార్ చొరవతో సమసిన స్థల వివాదం

చౌడేపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త

పాఠశాల భవనాలు, ప్రహరీగోడ నిర్మాణం విషయంలో నెలకొన్న వివాదం నేటితో సమిసిపోయింది. మండలంలోని పంచాయతీ కేంద్రం ఎ.కొత్తకోట ఉన్నతపాఠశాలకు నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా నూతన భవనాలు, ప్రహరీగోడ మంజూరైంది. అయితే అక్కడ నెలకొన్న స్థల వివాదం మూలంగా నెలరోజులుగా పనులు జరగలేదు. దీంతో ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్ అందించిన సమాచారం మేరకు తహశీల్దార్ మాధవరాజు, ఎంపిడిఓ సుధాకర్, గ్రామస్తులు పాఠశాల వద్దకు వెళ్ళి స్థల యజమానితో చర్చించి సమస్యను సద్దు మణిగించారు. దీంతో అధికారులకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

20నుంచి రాజనాలబండపై తిరుణాళ్ళు

చౌడేపల్లి, ఆగస్టు 18 ప్రభాతవార్త

ఈనెల 20నుంచి రెండు రోజుల పాటు రాజనాలబండపై తిరుణాళ్ళు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యేటా ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ తిరుణాళ్ళలో 20న బండకు సమీపంలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి కొండపై విశేష పూజలు, అఖండ జ్యోతి వెలిగించే కార్యక్రమాన్ని చేపడుతారన్నారు. 21న రాజనాలబండపై వున్న ఆంజనేయస్వామి ఆలయంలో విశేష పూజలు, వెంగళపల్లి యూత్ ఆధ్వర్యంలో పోకమానుబరగడం,ఉట్లోత్సవం వంటివి జరుగుతాయనీ, పగలంతా ఉచిత అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.భక్తులుఅధికసంఖ్యలోపాల్గొనిస్వామివారికృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

సదుం,ఆగస్టు18ప్రభాతవార్త

పాఠశాలల్లో ఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా గురువారం మహాత్మాజ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 5మంది పిల్లలకు చిరువ్యాధులకు చికిత్సలు అందించారు. విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ చరణ్ మాట్లాడుతూ పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత తప్పని సరిగా పాటించాలన్నారు. ప్రతి గురువారం పిల్లలకు రక్తహీనత నివారణ కొరకు ఐరన్ మాత్రలు భోజనం తరువాత తీసుకోవాలని చేతుల పరిశుభ్రత పాటించడం వల్ల చాలా వరకు జబ్బులు నివారించ వచ్చునని చెప్పారు. ఆరోగ్య పర్యవేక్షకులు నీలకంఠ, భాగ్యలక్ష్మి. ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మి,సర్తాజ్,మిడ్లెవల్ ప్రొవైడర్స్ రషీద్, శ్రావణి, మనీషా, శివాని,కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులరెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు పంపిణీ

కాణిపాకం, ఆగస్టు 18 ప్రభాతవార్త:

కాణిపాకం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థినిలకు కె.పట్నం కెనరా బ్యాంకు వారి సౌజన్యంతో కెనరా విద్యాజ్యోతి పథకం కింద గురువారం ప్రోత్సాహక నగదు బహుమతులను పంపిణీ చేశారు. ఈమేరకు 8, 9, 10వ తరగతుల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న ఐదు వేల రూపాయలు, 6,7 తరగతి విద్యార్థులకు 2,500 రూపాయలు వంతున ప్రోత్సాహక నగదు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ విజయకుమార్, ఫీల్డ ఆఫీసర్ సురేంద్ర, సీనియర్ క్యాషియర్ రాజ, పాఠశాల హెచ్ఎం చంద్రశేఖర్‌నాయుడు, పీడీ రవీంద్రారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

త్వరలో అందుబాటులోకి సదుం ప్రభుత్వ వైద్యశాల

సదుం,ఆగస్టు18ప్రభాతవార్త

సదుం యర్రాతివారిపల్లె మార్గంలో రూ.8 కోట్లతో నిర్మిస్తున్న సదుం ప్రభుత్వ వైద్యశాల భవనాలు త్వరలో అందుబాటులోకి రానున్నాయని డీసీహెచ్ఎస్ నాయక్ అన్నారు. గురువారం ఆయన వైద్యశాల భవన నిర్మాణాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు వైద్యశాల నిర్మాణం వేగంగా జరుగుతోందన్నారు. ఇక్కడ ప్రస్తుతం ముప్పై

పడకల వైద్యశాల అనుకున్నామని అయితే మంత్రి ఆదేశాలతో 50 పడకల వైద్యశాలగా నిర్మిస్తున్నామన్నారు.ఇక్కడ 7మంది స్పెషలిస్టు డాక్టర్లనునియమిస్తామని చెప్పారు. అదేవిదంగా సిబ్బంది ఉండేందుకు స్టాఫ్‌క్వార్టర్లుకూడానిర్మిస్తున్నామన్నారు.దానికి అనుబందంగా నర్సింగ్ కళాశాలనుఏర్పాటుచేయనున్నట్లుతెలిపారు. ఈవైద్యశాలలో ఎల్లప్పుడు సిబ్బందిఅందుబాటులోఉంటారనిపేర్కొన్నారు.ఆయనవెంట కమ్యూని టీవైద్యశాలచైర్మెన్‌కృష్ణారెడ్డి,సభ్యులు మురళి, రమామహేశ్వరి ,వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

సూళ్లూరుపేట,కోట,వెంకటగిరి ,బాలాయపల్లి దొరవారిసత్రం,

తెదేపా నాయకులపై అక్రమ కేసులు పెడితే సహించం ...నెలవల

నాయుడుపేట రూరల్, ఆగస్టు 18 ప్రభాతవార్త

సూళ్ళూరుపేట నియోజకవర్గలోని తెలుగు దేశంపార్టీ నాయకులు కార్యకర్తలపై పోలీసు లు అక్రమ కేసులు బనాయిస్తే సహించేది లేదని మాజీఎమ్మెల్యే నెలవల సుబ్రమణ్యం అన్నారు.నాయుడుపేటలో తెదేపా నాయకు లపై పోలీసులు అక్రమ కేసులు పెట్టారన్న సంగతి తెలవడంతో గురువారం పోలీసుస్టేషన్‌కు చేరుకొని పోలీసులను నిలదీశారు. పోలీసులు ఇకనైనా అదికారపార్టీని తొత్తులుగా వ్యవహరించడం మానుకోవాలని నెలవల సూచిం చారు.ఈసందర్భంగా నెలవల మాట్లడుతూ రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలు తొందన్నారు.న్యాయం అడిగిన వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆయన ఆరోపించారు.రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తాన్నారు.ఆయన వెంట సుబ్బారావు,కంధల క్రిష్ణరెడ్డి,రాజేంద్ర,తదితర నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

టాటామ్యాజిక్ వ్యాన్‌ను ఢీకొన్న లారీ

-ఆరుమందికి గాయాలు

చిల్లకూరు, ఆగస్టు 18 ప్రభాతవార్త

మండలంలోని ఏ-5 హోటల్ వద్ద జాతీయ రహదారిపై గురువారం కడప జిల్లా గోపవరం మండలం రాచాయిపేట గ్రామానికి చెందిన ఎస్‌కె ఫిరాజ్ కుటుంబసభ్యులతో కలిసి తిరుపతి జిల్లా వేనాడు దర్గాను దర్శించుకునేందుకు టాటా మ్యాజిక్ వ్యానులో 20 మందితో వెళుతుండగా ఏ-5 హోటల్ వద్దకు వచ్చేసరికి ఇసుకలారీ వెనుక నుండి వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో ఫిరాజ్,ఎస్‌కె మస్తానమ్మ,అబ్దుల్ రహీం,యాసినా,పెద మస్తానమ్మ, అనే వారికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన వారిని స్వర్ణటోల్ అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం గూడూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న చిల్లకూరు ఎస్ఐ సుధాకర్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చికిత్స పొందుతున్న వారి వద్దకు వెళ్లి మెరుగైన వైద్యం చేయాలని వైద్యులకు తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జాతర నాటికి పారిశుధ్యం మెరుగు పరుస్తాం

-కౌన్సిలర్ డిల్లిబాబు

వెంకటగిరి ఆగస్టు 18 ప్రభాతవార్త

పట్టణంలోని 21 వార్డుల్లో ఉన్న సమస్యలను జాతర నాటికి పరిష్కరిస్తామని కౌన్సి లర్, వైసిపి పట్టణ కన్వీర్ జి.డిల్లిబాబు తెలిపారు. గురు వారం పట్టణంలోని 21 వార్డు లో సైడు కాలువలో ఆగిఉన్న మురికినీటినిమున్సిపల్ సిబ్బం ది చేత పూడిక తీయించి సమ స్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగునీరు కాలువల్లో ప్రవహించక పోవడంవల్ల దోమల బెడద ఎక్కువగా ఉందన్నారు. ప్రతి రోజూ కాలువలను శుభ్రం చేయించాలని శానిటరి ఇన్స్‌స్పెక్టర్‌కు సూచించారు.గడప గడపకు మనప్రభుత్వంలో ప్రజలు చెప్పిన సమసలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట సచివాలయ సిబ్బంది ఉన్నారు.

రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

సూళ్లూరుపేట, ఆగస్టు 18 ప్రభాతవార్త

సూళ్లూరుపేట రైల్వేస్టేషన్ సమీపంలో గురువారం తెల్లవారుజామున రైలు కింద పడి గుర్తుతెలియని యువకుడు మృతిచెందాడు. మృతదేహం గుర్తించలేని విధంగా తునాతునకలైంది. సూళ్లూరుపేట నుంచి చెన్నై వెళుతున్న గుర్తుతెలియని వ్యక్తి ప్రమాదవశాత్తు కింద రైలు కింద పడ్డాడా, లేక ఆత్మహత్య చేసుకున్నాడాఅనిరైల్వేపోలీసులుదర్యాప్తు చేస్తున్నారు. మృతుని వయస్సు 35 నుంచి 40 సంవత్సరాలు ఉంటుందని,నీలపురంగుచారలలుంగీ, గులాబీ రంగు ఫుల్ హ్యాండ్స్‌షర్ట్ ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని సూళ్లూరుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి, రైల్వే ఎస్ఐ మాలకొండయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

సూళ్లూరుపేట, ఆగస్టు 18 ప్రభాతవార్త

రాష్ట్రంలోని ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వం లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని రాఘవయ్యపేట సచివాలయ ప్రాంతంలో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను కలుసుకొని వారికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ సందర్భంగా

పలువురుతమప్రాంతంలోఉన్నసమస్యలనుఆయనదృష్టికి తీసుకొచ్చారు. సాధ్యమైనంత వరకు వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

అనంతరం ప్రజలతో కలివిడిగా తిరుగుతూ టీ దుకాణంలోకి వెళ్లి టీ వేయడం, టెంకాయల అంగళ్లలో టెంకాయలు కొడుతూతనపర్యటన కొనసాగించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, కళత్తూరు శేఖర్‌రెడ్డి, పముజుల విజయలక్ష్మి, గోగుల తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అధికారులకు అభినందనలు

కోట, ఆగస్టు 18 ప్రభాతవార్త

కోట మండల తహశీల్దార్ పద్మావతి, డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జునరావులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అటు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా తహశీల్దార్ పద్మావతి, ఇటు ఆర్డీవో చేతుల మీదుగా డిప్యూటీ తహశీల్దార్ అవార్డులు అందుకోవడం అభినందనీయమని కోట మండలం పుచ్చలపల్లి జలసంఘం మాజీ అధ్యక్షులు దువ్వూరు వెంకటరమణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆయన గురువారం కోటలో విలేఖరులతో మాట్లాడుతూ మండల స్థాయి రెవెన్యూ అధికారులిద్దరికీ ఒకేసారి పురస్కారాలు లభించడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. విధి నిర్వహణలో వారు చక్కని ప్రతిభ కనబరుస్తూ, ప్రజలకు సేవలందిస్తూ మంచి అధికారులుగా గుర్తింపు పొందారని చెప్పారు. ప్రజల సమస్యలపై వారి దృష్టికితీసుకెళ్లినప్పుడుసానుకూలంగా, ఎంతో ఓపికగా తహశీల్దార్ సమాధానమిస్తారని చెప్పారు. ఇలాంటి అధికారులు మండలంలో ఉండటం కోట మండల ప్రజలు చేసుకున్న అదృష్టమని ఆయన చెప్పారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకల బహిష్కరణపై ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు

పెద్దపంజాణి ఆగష్టు18 ప్రభాతవార్త :

మండలోని వీరప్పల్లి గ్రామంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పంచాయతీ కార్యదర్శి, గ్రామవా లంటీర్లు బహిష్కరించడం పై రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుముడి విక్టర్ ప్రసాద్‌కు గురువారంవీరప్పల్లిఎంపిటిసి కెళ వాతిసుబ్రమణ్యంమాల మహా నాడుఅధ్యక్షుడు యమాలా సుద ర్శనం, రాయలసీమ ప్రధాన కార్యదర్శి చంద్రయ్య కలిసి ఫిర్యాదు చేసారు.తిరుపతి పద్మావతి అథిది గృహంలో వారు ఎస్సీ కమీషన్ చైర్మన్‌ను కలిసారు.వీరపల్లి సచివాలయం వద్ద సోమవారం సర్పంచ్ పార్వతమ్మ అధ్యక్షతన జరిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు తాను హాజరైయ్యానని ఎంపిటిసి కెళవాతి సుబ్రమణ్యం పేర్కొన్నారు.అయితే పంచాయతి కార్యదర్శి రిజ్వాన్,వాలంటీర్లు స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరు కాకుండా మూకుమ్మడిగా బహిష్కరించారని పేర్కొన్నారు.కార్యదర్శి,వాలంటీర్లు తాను దళితుడనే కారణంతోనే ఈ ఉత్సవాలు బహిష్కరించారని అనుమానం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందిచవలసిన వాలంటీర్లు ఇలా వ్యవహరించడంపట్ల ఆయన చైర్మన్‌కు ఫిర్యాదు చేసారు. కార్యదర్శి,వాలంటీర్లపై తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

రోడ్డుప్రమాదంలో ఇద్దరు యువకులకు తీవ్రగాయాలు

నాయుడుపేట రూరల్ ఆగస్టు 18 ప్రభాతవార్త ;

నాయుడుపేట మండలంలోని మేనకూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం సాయంత్రం జరిగింది.నాయుడుపేటకు చెందిన రవికుమార్,అంకయ్యలు కలిసి మోటార్‌సైకిల్‌పై మేనకూరులో ఉన్న ఓ కంపెనీలో డ్యూటికి వెళ్ళి తిరిగి ఇంటికి నాయుడుపేటకు వస్తున్న సమయంలో మేనకూరు వద్దకు వచ్చే సరికి ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి ప్రమాదవశాత్తు మోటర్‌సైకిల్ అదుపుతప్పి బోల్తాపడింది.దీంతో మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న రవికుమార్, అంకయ్యలు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గుర్తించి క్షతగాత్రులను 108 సహాయంతో చికిత్స నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైతులు తప్పనిసరిగా ఈ-పంటను నమోదు చేసుకోవాలి

-ఎడిఎ నాగార్జున సాగర్

వెంకటగిరి ఆగస్టు 18 ప్రభాతవార్త

రైతులు తప్పనిసరిగా ఈపంటలను నమోదు చేసుకోవాలని ఎడిఎ ఎం నాగార్జునసాగర్ తెలిపారు. గురువారం స్థానిక ఎడిఎ కార్యాలయంలో ఎఒలు, ఆర్‌బికే కేంద్రాల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి మండలాల్లో 8వేల ఎకరాల్లో వరి వేరుశనగ పంటలు సాగు చేస్తున్నట్లు తెలిపారు.రైతులు తప్పని సరిగా ఈ కర్షక్ యాప్‌లో పంటల వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. పంట బీమా,రైతు భరోసా, పంట నష్టపరిహారం, కనీస మద్దతు, విత్తనాల రాయితీ తదితర పథకాలు రావాలంటే పంట నమోదు తప్పనిసరని తెలిపారు. పిఎం కిసాన్ కొరకు తప్పనిసరిగా ఈకేవైసి చేసుకోవాలని తెలిపారు. కౌలు రైతులు సిసిఆర్‌సి కార్డులు చేసుకోవాలని తెలిపారు. స్పింకర్లు, బిందు సేద్యం రాయితీలు ఇస్తున్నట్లు తెలిపారు. డ్రోన్ల సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఎఒలు వర ప్రసాద్, వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి మండలాల ఎలు సుజాత, శిరీష, విజయభారతి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై కంకరరాళ్లతో ప్రయాణం నరకం

కోట,ఆగస్టు 18 ప్రభాతవార్త

చిల్లకూరు మండలం పల్లమాల నుంచి వాకాడు మండలం తూపిలి పాళెం వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులును కాంట్రాక్టర్లు చేస్తున్నారు.అయితే రోడ్డు పక్కన బర్సమ్‌కు వేసిన కంకర రోజుల తరబడి చదును చేయకపోవడంతో ఆయా ప్రాంతాల్లో పాద చారులు, ద్విచక్రవాహనదారులుతీవ్రఇబ్బందులుపడుతున్నారు. కనీసం రోడ్డును పర్యేవేక్షించిఇంజనీర్లు సైతంఆరోడ్డు పనులు గురించి పట్టంచుకోవడం లేదని ఆయా ప్రాంతాల ప్రజలు ఆరోపిస్తు న్నారు. కంకర తోలిన తరువాత రోడ్డు రోలర్‌తో చదును చేయించా ల్సిన కాంట్రాక్టర్ అవి ఏమీ పట్టించుకోకపోవడంతో రోడ్డుపై వెళ్లే సమయంలో ఇతర వాహనాల వల్ల గాయాలు పాలవుతున్నారు. ఆరోడ్డుకు ప్రభుత్వం రూ.17 కోట్లు రూపాయలను మంజారు చేసింది. ఇకనైనా అధికారులు జోక్యం చేసుకుని కంకరపై రోడ్డ రోలర్‌తో చదును చేయించాలని ప్రజలు కోరుతున్నారు. రోడ్డు పనులు జరిగి సమయంలో ట్యాంకర్లతోమంచినీళ్లే సైతంచల్లాల్సి వుంది.ఇతరవాహనాల రాకపోకల జరిగే సమయంలో దుమ్ము లేచి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఏలాంటి నిబంధనలు పాటించకుండా రోడ్డు నిర్మాణం జరుగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

డిఇ వివరణ:రోడ్డుపైకంకర లేచి ప్రజలకు ఇబ్బందులు పడుతున

దళిత గిరిజనులకు టిడిపి ఉచిత కరెంటు ఇస్తే ..

శ్రీకాళహస్తిరూరల్, ఆగస్టు 18 ప్రభాతవార్త

దళిత గిరిజనులకు తెలుగుదేశం ప్రభుత్వం ఉచిత కరెంటు సదుపాయం కల్పిస్తే నేటి ప్రభుత్వం ఉచితం రద్దు చేయటమే కాకుండా కొత్తగా చార్జీలను విధించటం దారుణమని తెలుగుదేశం నాయకులు ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో దశల వారీగా వాడవాడల్లో 'బాదుడే బాదుడు' కార్యక్రమాల్ని నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం మండలంలోని మారుమూల ఉన్న బివిపురం,గొల్లపల్లి గిరిజన కాలనీలో పర్యటించారు.ఈ సందర్భంగా గొల్లిపల్లి గిరిజన కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తెలుగుదేశం నాయకుడుగా గ్రామ గ్రామాలకు రోడ్లు వేయించారు. గ్రామాల అభివృద్ధియే లక్ష్యంగా పరిపాలిస్తే నేడు గ్రామానికి ఒక్కొక్కరిని ఎంపిక చేసి సామాజికాభివృద్ధిని తుంగలో తొక్కుతున్నారని ధ్వజమెత్తారు. ఆయన ఇంటింటికి తిరిగి నాటి అభివృద్ధిని నేటి దుస్థితిని వివరిస్తూ పర్యటించారు. గతంలో సామాజికాభివృద్ధియే లక్ష్యంగా తన తండ్రి పరిపాలించారని అయితే నేడు మధుసూధనరెడ్డి

ఏమి చేసింది లేదని వివరించారు.ఈ సందర్భంగా కొందరు మహిళలు 'ఒక్క చాన్సు'మాట నమ్మి మోసపోయామని వివరించినట్లు తెలిపారు. గ్రామాల్లోకి వెళ్ళినపుడు తెలుగుదేశం వర్గాలు భారీ ఎత్తున స్వాగతం పలుకుతున్నారు. తాము వస్తే మళ్ళీ దళిత,గిరిజనులకు తగిన ప్రాధాన్యత ఇస్తామని గతంలో ఇచ్చిన వెసులుబాట్లను అమలు చేస్తామనివివరిస్తున్నారు.మీకు ఇచ్చేది గోరంత వారు దోచుకుంటున్నది

వైకాపా ప్రభుత్వం రద్దు చేసింది... -దేశం ధ్వజం

కొండంత అని వివరిస్తూ నేడు ఏమైనా కొనేటట్లు ఉందా? కరెంటు చార్జీలు బాదుడు, ఇంటి పన్నులు, నీటి పన్నులు, చెత్త పన్నులు, ఒక్క కొత్త చెరువు నిర్మించారా? నాటి ఎస్ ఎస్ కాలువను గురించి పట్టించుకున్నారా?మరి మన్నవరం ఫ్యాక్టరీని ఎందుకు తెరిపించలేదని ప్రశ్నించారు. తాము అధికారంలో ఉన్నపుడు పాదయాత్రలు చేసిన ఎంఎల్ఏ నేడు ఎందుకు పెదవి విప్పటం లేదని సుధీర్‌రెడ్డి ప్రశ్నించారు.ఈ కార్యక్రమాల్లో మండల అధ్యక్షుడు కామేష్‌యాదవ్, మాజీ వైస్ చైర్మెన్ తాటిపర్తి ఈశ్వర్‌రెడ్డి, మాజీ మార్కెటింగ్ కమిటి చైర్మెన్లు చెలికం పాపిరెడ్డి, రంగినేని చెంచయ్యనాయుడు,రైతు సంఘ ఉపాధ్యక్షుడు తాటిపర్తి రవీంద్రనాథ్‌రెడ్డి,కృష్ణయాదవ్,గ్రామస్థులు వెంకటసుబ్బారెడ్డి,చంద్రయ్య,మునిశేఖర్, నాగేశ్వరరావు, కృష్ణయాదవ్, దుర్గ,ర మేష్, హరి, వినయ్,సుజిత్,రాజేష్‌లు గ్రామాల్లో ఏర్పాట్లు పర్యవేక్షించారు.

శ్రీకాళహస్తిలో తప్పిన పాప - అప్పగించిన పోలీసులు

శ్రీకాళహస్తి,ఆగస్టు 18 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పట్టణంలోని కుమారస్వామి తిప్ప వద్ద ఓ రెండేళ్ళ పలుకులు రాని చిన్నారి సంచరిస్తుండగా గుర్తించిన ట్రాఫిక్ సిబ్బంది కానిస్టేబుల్ పురుషోత్తం రెడ్డి ఆ పాపను వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో అప్పగించారు. ఈ వార్త సోషల్ మీడియాలో హల్‌చల్ చేయటంతో తల్లిదండ్రులు పోలీసుస్టేషన్ వద్దకు చేరుకున్నారు. ఆ పాప మంచినీళ్ళ గుంట వద్ద నివాసముంటున్న సతీష్ నిర్మలల కుమార్తెగా గుర్తించారు. వారు వచ్చి ఆ పాప పేరు మిధునశ్రీ అని ఆడుకుంటూ ఆడుకుంటూ అక్కడకు చేరుకొని ఉండవచ్చునని పోలీసులకు వివరించారు. ఈ మేరకు ఎస్ఐ సంజీవ్ కుమార్ పరిశీలించగా ఆ పాపను తల్లిదండ్రులకు అప్పగించారు.పోలీసులకు పాప తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

కారు ఢీకొని ఒకరు: గోడ కూలి మరొకరికి గాయాలు:

శ్రీకాళహస్తి/శ్రీకాళహస్తి రూరల్, ఆగస్టు 18 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మున్సిపల్ పరిధి రూరల్ పరిధిలో జరిగిన రెండు సంఘటనల్లో ఇద్దరు గాయపడ్డారు. వీరిని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. గురువారం జరిగిన ఈ సంఘటనలకు సంబంధించి 108 సిబ్బంది అందించిన సమాచారం మేరకు శ్రీకాళహస్తి ఎల్ఐసి కాలనీ వద్ద ఓ స్కూటరిస్టును కారు ఢీకొనటంతో గాయపడి స్పృహ తప్పాడు. సమాచారం అందిన వెంటనే 108 సిబ్బంది ఆతన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఆతను పట్టణంలోని ముత్యాలమ్మగుడి వీధికి చెందిన గురవయ్య(31)గా గుర్తించారు. అదేవిధంగా శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరి వద్ద యుద్ధ ప్రాతిపదికపై ఆరు లేన్ల రోడ్డు నిర్మాణానికి అడ్డంగా ఉన్న గృహాలను తొలగిస్తున్నారు. జెసిబి డ్రైవర్ ఓ ఇంటి గోడను కూలదోస్తుండగా అక్కడే నిద్రిస్తున్న ఓ బిచ్చగాడి రెండు కాళ్ళపై పడినట్లు సమాచారం.ఆతన్ని 108 సిబ్బంది పైలెట్ హరీష్‌రెడ్డి, సిబ్బంది హుటాహుటిన ఏరియా ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతి ఒక్కరికీ ఓటునమోదు చేయాలి

-నియోజకవర్గ ఎన్నికల ఉపతహశీల్దార్

.తొట్టంబేడు, ఆగస్టు 18 ప్రభాతవార్త

17సంవత్సరాల వయస్సు వారందరి నుంచి ఓటుహక్కు నమోదుకు సంబందిత నమోదు పత్రాలు స్వీకరించాలని నియోజ కవర్గ ఎన్నికల ఉపతహశీల్దార్ ఉషారాణి అన్నారు. గురువారం ఆమె తొట్టంబేడు తహశీల్దార్ కార్యాలయంలో విఆర్ఓలు, సచివాలయ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా తహశీల్దార్ సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలోనిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచించిన నియమనిబంధనల మేరకు 17సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నుంచి ఓటు నమోదు పత్రాలు స్వీకరించాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరినీ గుర్తించాలని తెలిపారు. ప్రస్తుతం ఓటరునమోదుకు ఆధార్‌లింక్ చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశించిందని అయితే ఓటరు ఇష్టపడితేనే ఓటుకార్డుకు ఆధార్‌లింక్‌చేయాలన్నారు. ఆధార్‌కార్డు లింక్‌చేసినట్లయితే దొంగ ఓట్లకు అడ్డుకట్ట వేసినట్లే అన్నారు. తహశీల్దార్ సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ నియమనిబంధనలు అందరు పాటించాలని ఎవరైనా ఎన్నికల కమిషన్‌తో పెట్టుకుంటే తీవ్రపరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని కోరారు. సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ మురళీ, ఎన్నికల సిబ్బంది సురేష్, శివ, విఆర్ఓలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు సన్మానం

బంగారుపాళ్యం, ఆగస్టు 18 ప్రభాతవార్త:

బంగారుపాళ్యం గ్రామ పంచాయతీలు విధులు నిర్వహిస్తూ స్వాతంత్ర్య దినోత్సవం రోజు జిల్లా స్థాయిలో ఉత్తమ సేవకులుగా జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి చేతుల మీదుగా అవార్డులు పొందారు. వీరిలో పంచాయతీ కార్యాలయ అటెండర్ షఫీ, పంచాయతీ పారిశుధ్య కార్మికులు పొన్నుణి, సుబ్రమణ్యంలు వున్నారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో అవార్డు పొందిన ముగ్గురిని ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యాలయంలో మాజీ జడ్పీ ఛైర్మన్ కుమార్‌రాజా, జడ్పీటిసీ సోమశేఖర్, సర్పంచ్ ఉమాదేవి, ఉప సర్పంచ్ కామరాజు, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, వైకాపా మైనార్టీ ఉపాధ్యక్షుడు సర్ధార్, కార్యదర్శి శంకరయ్య, కో-అప్షన్ సభ్యుడు అన్ను, పలువురు వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కృష్ణాష్టమి వేడుకలు

యాదమరి, ఆగస్టు 18 ప్రభాతవార్త:

యాదమరి మండలం దళవాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయురాలు హిమబిందు విద్యార్థులతో రాధా, కృష్ణుల వేషాధారణ వేయించి వారితో నృత్య ప్రదర్శన చేయించారు. ఆపై పాఠశాల ఆవరణలోనే కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించి విద్యార్థులు, తల్లిదండ్రులకు చక్కెర పొంగలి పంచిపెట్టారు. ఈ సందర్భంగా మహిళా టీచర్ హిమబిందు మాట్లాడుతూ శాంతి, ప్రేమ, అనురాగాలకు శ్రీకృష్ణుడు ప్రతిరూపం అన్నారు. గత 9 సంవత్సరాలుగా పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేంద్ర, జమునరాణి, సరస, రెహన, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టీసీ షాపుల నిర్వహణకు దరఖాస్తులు ఆహ్వానం!

-నిర్వాహకులకు డిపిటిఓ చెంగల్‌రెడ్డి పిలుపు

తిరుపతి ప్రెస్‌క్లబ్,ఆగస్టు 18 ప్రభాతవార్త:

తిరుపతి జిల్లాలోని ఏపిఎస్ఆర్టీసీ డిపోలలో షాపులను అద్దె ప్రాతిపదికన నిర్వహించుకోవడానికి టెండర్ల కోసం నిర్వాహకుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి(డిపిటిఓ) తిమ్మాడి చెంగల్‌రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.తిరుపతి శ్రీహరి బస్‌స్టేషన్ నందు 19 షాపులు, శ్రీనివాస బస్‌స్టేషన్ 11,ఏడుకొండలు బస్‌స్టేషన్ 2,కమర్షియల్ కాంప్లెక్స్ 10,పుత్తూరు 3,శ్రీకాళహస్తి 6,సత్యవేడు 2,వాకాడు డిపో పరిధిలోని కోట 6,నూళ్లూరుపేట డిపో పరిధిలోని నాయుడుపేట 20,గూడూరు 4,వెంకటగిరి 3,అన్నమయ్య 1,రేణిగుంట 2,రంగంపేట 3,చంద్రగిరి 1,పిచ్చాటూరు 1,ఏర్పేడు 1,నాగలాపురం 3,నూళ్లూరుపేట 1తో కలిపి మొత్తం 99 షాపులకు దరఖాస్తులు కోరుతున్నట్లు డిపిటిఓ వివరించారు.దరఖాస్తులను ఈనెల 26వ తేదీ మధ్యాహ్నం 2 గంటల లోపు జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయంలోని టెండరు బాక్సులో వేయాలన్నారు. అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు టెండరుదారుల సమక్షంలో బాక్సు ఓపెన్ చేయడం జరుగుతుందని అన్నారు.ఆసక్తి గల వారు టెండర్‌లో పాల్గొనవచ్చని డిపిటిఓ చెంగల్‌రెడ్డి పిలుపునిచ్చారు.

నేడు వాహనాలు వేలం

వెదురుకుప్పం, ఆగస్టు 18 ప్రభాతవార్త :

పోలీసులు పట్టుకున్న వాహనాలను శుక్రవారం ఉదయం 10 గంటలకు వేలం వేయడం జరుగుతుందని ఎస్ఐ గోపి గురువారం తెలిపారు. పోలీసులు నిర్వహించిన వాహనాల తనిఖీలో పట్టుబడ్డ ఒక ఆటో, టివిఎస్. ఎక్సెల్,రెండు ద్విచక్ర వాహనాలు, రెండు మోటార్ సైకిల్స్‌కు వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆశక్తిగల వారు వెదురుకుప్పం పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఉదయం 10 గంటలకు జరిగే వేలం పాటలో పాల్గొన
వచ్చన్నారు. ఇతర షరతులు వర్తిస్తాయని చెప్పారు.

రెండవ విడత ఐటిఐకి దరఖాస్తులు ఆహ్వానం

వెదురుకుప్పం, ఆగస్టు 18 ప్రభాతవార్త :

రెండవ విడత పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో చేరదలుచుకున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ భైవర్ గురువారం తెలిపారు. 2022- 2023 విద్యా సంవత్సరంలో ఐటిఐలో చేరడంకు ఆసక్తిగల అభ్యర్థులు ఐటిఐ.ఎపి.ఎన్ఐసి.ఇన్ వెబ్‌సైట్‌లో 24.08.2022 సాయంత్రం 5 గంటలలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 29.08.2022 ఉదయం 10 గంటలకు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో వెదురుకుప్పం పారిశ్రామిక శిక్ష కేంద్రంలో హాజరుకావాలని చెప్పారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎలాంటి కాల్ లెటర్స్ పంపడం జరగదని గుర్తించాలని చెప్పారు. ఇతర వివరాలకు 9533723022, 9533394950, 94925 71731 సెల్ నంబర్స్‌ను సంప్రదించాలని చెప్పారు.

శ్రీకృష్ణజన్మాష్టమిని సంతోషంగా జరుపుకోండి

తిరుపతి,ఆగస్టు 18ప్రభాతవార్త:

శ్రీకృష్ణజన్మాష్టమినితిరుపతి ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని పద్మావతిపురంలోని పాస్ మనోవికాసకేంద్రం పిల్లలు ఆకాంక్షించారు. శ్రీకృష్ణుని వేషధారణలో పిల్లలు ముస్తాబై పండుగను తలపించేలా చూశారు.

కుమారి తుండా అమృత కూచిపూడి రంగప్రవేశం

తిరుపతి,ఆగస్టు 18ప్రభాతవార్త:

శ్రీవారి పాదాలచెంత కుమారి అమృత కూచిపూడి నృత్య అరంగేట్రం 21వతేదీ చేయనుంది, చంద్రగిరి తొండవాడకు చెందిన నాగప్రసాద్ కుటుంబం దుబాయ్‌లో స్థిరపడ్డారు. అయితే వీరి కుమార్తెకు తెలుగుసాంప్రదాయం నృత్యం, కూచిపూడినృత్యంనేర్పించారు.చిన్నారి తొలిసారిగా 21వతేదీ తిరుపతిలోనిమహతిఆడిటోరియంలోసాయంత్రం 5.30గంటలకు రంగప్రవేశంతో తొలి కార్యక్రమం నిర్వహించనుంది.

ఈ ప్రభుత్వం పోవాలి

-బాదుడేబాదుడులో టిడిపి

రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వంలో పేదప్రజలు అవస్తలు పడుతున్నారని,ఈప్రభుత్వంపోయిటిడిపి అదికారంలోకి వస్తే ప్రజలకు అండగా ఉంటామని టిడిపి నేతలు అన్నారు. బాదుడేబాదుడు కార్యక్రమంగురువారంసాయంత్రం నగరంలోని కుమ్మరతోపు, బాలాజీకాలనీల్లో సాగింది.

ఫోట్ బాదుడు,ప్రభాతవార్త-తిరుపతి

నదిలో మురికిని తొలగించండి

శ్రీకాళహస్తి,ఆగస్టు 18 ప్రభాతవార్త

స్వర్ణముఖి ఆధునీకరణలో భాగంగా చేస్తున్న పనులతో దర్గా వద్ద నివాసముంటున్న వారికి మురికినీటి ఇబ్బంది ఏర్పడుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులు మున్సిపల్ డిఇఇ వెంకటరమణకు ఫిర్యాదు చేసారు. దేశం నాయకుడు జి.విజయకుమార్ సారధ్యంలో మాజీ కౌన్సిలర్ ప్రసాద్‌నాయుడుల సారధ్యంలో స్వర్ణముఖి గట్టున దర్గా మిట్ట నుంచి వచ్చే మురికి నీటి పైప్ లైన్ పగిలి నీరు నిల్వ అయ్యింది.దీని ప్రభావంతో అక్కడే ఉన్న బోర్‌లో నీరు కలుషితమై జనం ఇబ్బంది పడుతుండటంతో ఈ ప్రాంతానికి చెందిన తెలుగుదేశం నాయకులు పోలూరుశ్రీనివాసులు రెడ్డి మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయుడులు పట్టణ పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్‌కు వివరించి మున్సిపల్ డిఇఇ వెంకటరమణను అక్కడకు తీసుకొచ్చి సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. గోడ నిర్మాణం జరుగుతున్నందువల్ల మరమ్మత్తులు చేయటానికి కొంత ఇబ్బంది అని పరిశీలించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తామని డిఇఇ భరోసా ఇచ్చారు.

ప్రతి ఒక్కరు డిజిటల్ సభ్యత్వ నమోదు

- జిడినెల్లూరు నియోజకవర్గ 'దేశం' ఇన్‌ఛార్జీ చిట్టిబాబు

పాలసముద్రం, ఆగస్టు 18 ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదు చేసుకోవాలని జిడినెల్లూరు నియోజకవర్గ 'దేశం' ఇన్‌ఛార్జీ భీమనేని చిట్టిబాబు పిలుపునిచ్చారు. పాలసముద్రంలో గురువారం తెలుగుదేశం డిజిటల్ సభ్యత్వ నమోదును నియోజకవర్గ కో-ఆర్డినేటర్ భీమనేని చిట్టిబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పార్టీ యూనిట్ ఇన్‌ఛార్జీ విజయ్‌కుమార్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంపై ప్రజలు విసిగి పోయారని రానున్నది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనన్నారు. పాలసముద్రం మండలంలోని ప్రతి పంచాయతీలో డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ సభ్యత్వం పొందిన వారికి ప్రమాదం జరిగితే 2 లక్షల రూపాయల ఇన్సురెన్స్ క్లెయిమ్ అవుతుందన్నారు. మండల ప్రధాన కార్యదర్శి శేఖర్‌రాజు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో తప్పుడు కేసులు నమోదు చేసి దేశం నాయకులు, కార్యకర్తలను వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. సిఎం ఉచిత పథకాల వల్ల రాష్ట్రం అప్పులఊబిలోకూరుకుపోయిమరోశ్రీలంకగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాడు - నేడు పనులు వేగవంతం చేయాలి : ఎంపిడివో

వెదురుకుప్పం, ఆగస్టు 18 ప్రభాతవార్త :

రెండవ విడత నాడు - నేడు పనులను వేగవంతం చేయాలని ఎంపిడివో సుధాకర్‌రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రెండవ దశ నాడు - నేడు భవన నిర్మాణ పనుల పురోగతి పై మండల విద్యాశాఖాధికారి, ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, సిఆర్‌పిలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంకు రెండవ దశలో 32 పాఠశాలలకు నాడు- నేడు పథకంలో భాగంగా నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు.

ఇప్పటి వరకు ఏఏ పాఠశాలలో ఎంత శాతం పనులు జరిగాయి ప్రశ్నించి తెలుసుకున్నారు. పనులు ప్రారంభం కాని పాఠశాలలో సమస్యలు అధికమించి
వెంటనే పనులు ప్రారంభించాలని చెప్పారు. నాడు- నేడు పనులపై జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ఉన్నారని, క్షేత్రస్థాయి సిబ్బంది గుర్తించి పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. రాష్ట్రంలో నాడు - నేడు పనులలో ప్రథమ స్థాయిలో, జిల్లాలో మండలం ప్రథమ స్థానంలో నిలిపే ప్రతి ఒక్కరు పనిచేసి పనులు పూర్తి చేయించాలన్నారు. పాఠశాలకు ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను వ్యయం చేసి నాణ్యత ప్రమాణాలు పాటించడంలో రాజీలేకుండ చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎంఇవో విజయకుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్,సిఆర్‌పిలు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

కర్నాటక రాష్ట్ర సీఎం రాక

తిరుపతి కలెక్టరేట్, ఆగష్టు 18 ప్రభాతవార్త ః

కర్నాటక సీఎం బసవరాజ్ బొమ్మే రెండు రోజులు పాటు జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బెంగుళూరు విమానాశ్రయం నుంచి బయలు దేరి రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుంచి తిరుమల వెళ్ళి రాత్రి బస చేస్తారు. 19న శుక్రవారం ఉదయం శ్రీవారిని దర్శించుకుని 8 గంటలకు కర్నాటక సత్రాల వద్ద కర్నాటక డెవలప్‌మెంట్ ప్రాజెక్టును పరిశీలించి, 9.30గంటలకు తిరుమలలో బయల దేరి 10.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని తిరుగు ప్రయాణం కానున్నారని జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు.

నాబార్డు సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం

నిండ్ర,ఆగష్టు 18 ప్రభాతవార్త :

నాబార్డు వారి సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం గురువారం మండలంలోని కచ్చరవేడు గ్రామంలో యంవి రూరల్ పోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాతి బృందం చే జరిగింది. ఈసందర్భంగా బ్యాంకులో ఉన్నటువంటి స్కీమ్స్ గురించి పథకాలు,రుణాలు ,జీవనజ్యోతి,బీమా యోజన పథకం గురించి సురక్షబీమా,అటల్‌పెన్షన్ యోజన పథకం,ఇన్సూరెన్స్ పథకాలును మ్యాజిక్ షో,మాటలద్వారాప్రజలనుఆకట్టుకొనేవిధంగాతెలియజేసారు.ఈకార్యక్రమంలోపీల్డ్‌ఆఫీసర్ నరేంద్ర, బ్యాంకుమిత్రా జయసుధ,కళాజాత బృందం మహేష్,రాజేష్,జైసూల్,రాము తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

నారాయణవనం, ఆగస్టు 18 ప్రభాతవార్త :

పుత్తూరు సమీపం పరమేశ్వరమంగళంలోని శ్రీ చైతన్య టెక్నోస్కూల్‌బ్రాంచ్‌లోగురువారంమధ్యాహ్నం శ్రీకృష్ణాష్టమి వేడుక సంబరాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకున్నారు.ముందుగాశ్రీకృష్ణున్నిపుష్పాలతో సమనోహరంగా అలంకరించిన తర్వాత పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నవిద్యార్థులకు స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. విద్యార్థులు శ్రీకృష్ణుని వేషాధారణలో అలరించారు. అనంతరం ఉట్లోత్సవం ఘనంగా జరిగింది. ఉట్టిని కొట్టడానికి విద్యార్థులు పోటీపడ్డారు. అలాగే టీచర్లు కూడా ఈ ఉట్లోత్సవంలో పాల్గొన్నారు. ఉట్టిని వగలకొట్టిన విజేతకు బహుమతి అందజేశారు. ప్రిన్సిపాల్ సుధా, టీచర్లు, విద్యార్థులు అందరు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డుగ్రహీత దివ్యకు ఘనసత్కారం

నారాయణవనం, ఆగస్టు 18 ప్రభాతవార్త :

మండలంలోనిపాలమంగళం సచివాలయంలో అగ్రికల్చర్ శాఖలోపనిచేస్తున్న దివ్యకు ఆగస్టు 15వతేది ఉత్తమ అవార్డురావడం పట్ల గురువారం ఆమెను సన్మానం చేశారు. పాలమంగళం సచివాలయంలో సర్పంచ్ కె.సాయిరవి, గ్రామస్తులు, సచివాలయం సిబ్బందిఆమెనుదుశ్శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనతికాలంలోనే ఆమె రైతులకు చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డును అందుకోవడం ఆనందంగా వుందన్నారు. భవిష్యత్తుల్లోను మరిన్ని అవార్డులను అందుకోవాలని కోరారు.

రోగాలు రాకుండా జాగ్రత్త వహించండి - కిరణ్‌కుమార్

రేణిగుంట, ఆగస్టు 18 ప్రభాతవార్త:

వివిధ రకాల రోగాలు వచ్చి బాధపడడం కంటే రోగాలు రాకుండాజాగ్రత్తవహించడం ఎంతో శ్రేయస్కరమని డిప్యూటీ డెమో కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. రేణిగుంట బాలుర ఉన్నత పాఠశాలలో తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీహరి ఆదేశాల మేరకు ఆరోగ్య భద్రతపై సమావేశం జరిగింది. సమావేశంలో డిప్యూటీ డెమో కిరణ్‌కుమార్ దోమల నివారణ, పరిసరాల శుభ్రత, లింగ నిర్ధారణ, వ్యక్తిగత శుభ్రత, కోవిడ్ వ్యాక్సిన్ బూస్టర్ డోస్ ప్రాధాన్యత అంశాలపై అవగాహన కల్పించారు. కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో భౌతిక దూరం పాటించి మాస్కులు ధరించి చేతులు శుభ్రంగా కడుకోవాలని సూచించారు. డెంగ్యూ లాంటి సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. జ్వరాన్ని అశ్రద్ధ చేయకుండా తక్షణం ప్రాథమిక వైద్య కేంద్రానికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. 18 సంవత్సరాలపైబడి 59 సంవత్సరాల లోపు వారికి కోవిడ్ వ్యాక్సిన్ బూస్టర్ డోస్ ప్రతి సోమ, శుక్రవారం ఉచితంగా వేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో హైస్కూలు హెడ్మాస్టర్ ప్రసాద్, సుభాషిణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

విజయపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త :

మండలంలోని పన్నూరు సబ్‌స్టేషన్ వద్ద వున్న ప్రభుత్వ ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కాలేజీ ప్రిన్సిపల్ పి.గణేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటిఐ కాలేజీలో ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్ మెకానిక్, డీజిల్ మెకానిక్, ఫిట్టర్, కంప్యూటర్ ఆపరేటర్ ప్రోగ్రామ్ అసిస్టెంట్, వెల్డర్, డ్రాఫ్ట్‌మెన్ సివిల్ విభాగాలు వున్నాయని తెలిపారు. పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఐటిఐలో చేరేందుకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 24వ తేదీ సాయంత్రం అయిదు గంటల్లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని స్పష్టం చేశారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోలేని వారు సర్టిఫికెట్ జెరాక్స్ ప్రతులను కాలేజీలో అందించాలన్నారు. ఈ నెల 29వ తేదీన ప్రవేశాలకు కౌన్సిలింగ్ జరుగుతుందన్నారు. ఐటిఐ పూర్తి చేసిన విద్యార్థులకు త్వరితగతిన ఉపాధి అవకాశాలు పొందడానికి అవకాశం వుందని, విద్యార్థులు తల్లితండ్రులు ఈ విషయం గమనించి తమ పిల్లలను ఐటిఐలో చేర్చేందుకు చొరవ చూపాలని కోరారు. వివరాలకు 9885320544, 6303156450, 9441647174 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

శ్రీకృష్ణ జయంతి ఉత్సవాలకు ముస్తాబైన ఆలయాలు

పుత్తూరురూరల్, ఆగస్టు 18 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణం మండల పరిధిలోని పలు ఆలయాలు శ్రీకృష్ణ జయంతి ఉత్సవాల సందర్భంగా ముస్తాబ

కుంభాభిషేకం బందోబస్తు ఏర్పాట్లును పరిశీలించిన ఎస్పీ

కాణిపాకం, ఆగస్టు 18 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానంలో ఈనెల 21న జరుగనున్న ప్రధాన ఆలయ చతుర్వేద హవన సహిత మహాకుంభాభిషేకం సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లును జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ఆలయంలో ఈనెల 21న ప్రధాన ఆలయ చతుర్వేద హవన సహిత మహాకుంభాభిషేకం జరుగనుంది. ఈఉత్సవాలకు పలువురు మంత్రులు, ప్రముఖులు హాజరు కానున్నారు. ఈమేరకు దేవస్థానం వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఈ బందోబస్తు ఏర్పాట్లును జిల్లా ఎస్పీ గురువారం ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఈఈ వెంకట నారాయణలతో కలసి పరిశీలించారు. ఈమేరకు విఐపీలు, వివిఐపీలు రాక సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చేపట్టవలసిన బందోబస్తుపై చర్చించారు. అలాగే ఆలయ లోపుల, వెలుపల పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కుంభాభిషేకం కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొంటున్నందున దేవస్థానం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్పీ వెంట చిత్తూరు డీఎస్పీ సుధాకర్‌రెడ్డి, చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ శ్రీనివాసులు రెడ్డి, ఎస్సై రమేష్‌కుమార్, ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధుని సేవలో...

జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి గురువారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారిని దిర్శంచుకున్నారు. ఆయనకు ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి దర్వన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఎస్పీ వెంట పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

శివయ్యసేవలో స్పీకర్ తమ్మినేని సీతారాం

శ్రీకాళహస్తి,ఆగస్టు 18 ప్రభాతవార్త : దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి గురువారం రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారం కుటుంబసమేతంగా విచ్చేశారు. వారికి ఆలయ పరిపాలనా భవనం వద్ద శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సారధ్యంలో ఘన స్వాగతం పలికారు. కాగా దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు శ్రీనివాసులు,వారి సహాచరులు, ఆలయాధికారి వికె సాగర్‌బాబు పర్యవేక్షణలో వేదపండితులతో స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న తమ్మినేనికి గురు దక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. కాగా శ్రీకాళహస్తిపుణ్యక్షేత్రానికి వచ్చిన సందర్భంగా స్పీకర్‌కు శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డి, ఆయన తనయ బియ్యపు పవిత్రారెడ్డి వేర్వేరుగా దారుశిల్పాలను అందించారు. బోర్డు సభ్యులు బుల్లెట్ జయశ్యాం, సాధన మునస్వామి, మహీధర్‌రెడ్డి, రమాప్రభ, పసల సుమతి, ప్రత్యేకాహ్వానితులు జూలుగంటి సుబ్బారావు, పవన్, చింతామణి పాండు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పగడాల రాజు, కోళ్ళూరు హరినాయుడు, సూరావారి సురేష్, అధికారులు ఇఓ వికెసాగర్‌బాబు, ఆర్‌డిఓ కెవియస్ రామారావు, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి సూపరింటెండెంట్ అయ్యన్న, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు రెడ్డి వైకాపా నాయకులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావడం మా అదృష్టం

కాణిపాకం, ఆగస్టు 18 ప్రభాతవార్త: సత్యప్రమాణాలను నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావడం మా అదృష్టంగా భావిస్తున్నట్లు ఆలయ పునర్నిర్మాణ దాతలు ఐకా రవి, గుత్తికొండ శ్రీనివాస్‌లు అన్నారు. ప్రవాస భారతీయులైన ఐకా రవి, గుత్తికొండ శ్రీనివాస్‌లు సుమారు 10 కోట్లు రూపాయల వ్యయంతో కాణిపాకం ఆలయ ప్రధాన ఆలయం పునర్నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేశారు. ఈమేరకు ఈనెల 21న జరుగనున్న ప్రధాన ఆలయ చతుర్వేద హవన సహిత మహాకుంభాభిషేకం పూజల్లో దాతలు కుటుంబ సమేతంగా పాల్గొంటున్నారు. ఈసందర్భంగా దాతల సమన్వయకర్త గొట్టపాటి రామకృష్ణప్రసాద్, ఆలయ ఈఓ ఎంవి.సురేష్ బాబులతో కలసి మీడియాతో మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన కాణిపాకం ఆలయకు ఏదో చేయాలనే ఉద్దేశ్యంతో ఆలయ పునర్నిర్మాణ పనులకు పూనుకున్నట్లు తెలిపారు. ఈఆలయ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు ఐకా రవి, గుత్తికొండ శ్రీనివాస్‌లు తెలిపారు. దేవుని కృప వల్ల నిర్విఘ్నంగా నిర్మాణ పనులు దిగ్విజయంగా పూర్తయాయ్యయని తెలిపారు. ఈఆలయం దినదినాభివృద్ధి చెంది ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ప్రపంచస్థాయి అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ పథకాలపై ప్రజా చైతన్యం కోసమే : మంత్రి రోజా

పుత్తూరురూరల్, ఆగస్టు 18 ప్రభాతవార్త: ప్రభుత్వ పథకాలపై ప్రజా చైతన్యం కోసమే ప్రతి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి రోజా తెలిపారు. పుత్తూరు మండలం గొల్లపల్లి సచివాలయం పరిధిలోని రెండో రోజు గొల్లపల్లి దళితవాడ, కసింకుప్పం, సదాశివపురం ఎస్టీ కాలనీల్లో మంత్రి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గురువారం పాల్గొన్నారు. గొల్లపల్లిలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి లబ్ధిదారులకు వివరించారు. స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల వలన కలుగుతున్న లబ్ధిని ప్రజలే స్వయంగా మంత్రికి చెప్పడం విశేషం. వైసీపీ ప్రభుత్వంలో పారదర్శకంగా అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను గురించి మంత్రి రోజా వివరించారు. గొల్లపల్లి సచివాలయ పరిధిలో గొల్లపల్లి దళితవాడ, కసింకుప్పం, సదాశివ ఎస్టీ కాలనీల్లో తమ ఇంటి వద్దకే విచ్చేసిన మంత్రిని ప్రజలు సాదరంగా ఆహ్వానించి గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో పుత్తూరు గ్రామీణ మండల ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, ఇతర ముఖ్య పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, అభిమానులు పాల్గొన్నారు.

చేపల చెరువు తొలగింపు-స్పందించిన అధికారులు

'వార్త ప్రభావం'

తొట్టంబేడు, ఆగస్టు 18 ప్రభాతవార్త : తొట్టంబేడు మండలం ఆక్రమణలకు నిలయంగా మారింది. అయితే ఇక్కడ ఫుల్ అడిషనల్ ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన సుధీర్‌రెడ్డి ఆక్రమణలకు అడ్డుకట్ట వేస్తూ అక్రమార్కులకు చుక్కలు చూపుతున్నారు. ఈనేపథ్యంలో మండలంలోని కాలువ పోరంబోకు, చెరువు పోరంబోకు భూముల్లో చేయిపెడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బుధవారం వార్త దినపత్రికలో 'ప్రభుత్వ భూముల్లో చేపల చెరువులు- జాతీయనాయకుల పేరుతో ట్రస్టులు' అన్న శీర్షికన వార్త ప్రచురితం కావడంతో వెంటనే స్పందించిన తహశీల్దార్ సుధీర్‌రెడ్డి తమ సిబ్బందితో అక్కడకు చేరుకుని చేపలచెరువు నిర్మాణానికి సంబంధించి చేస్తున్న పనులను అడ్డుకుని జెసిబితో తొలగించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ చేపల చెరువు నిర్మాణం జరుగుతున్న భూమి పూర్తిగా అనాధీనం అని తెలిపారు. ఎవ్వరైనా ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు జరిగితే సహించేది లేదని తెలిపారు. ఆక్రమణల తొలగింపుల్లో ఆర్ఐ ధనంజయులు, సచివాలయ సర్వేయర్ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

మా బలం ప్రజలే : ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

రేణిగుంట, ఆగస్టు 18 ప్రభాతవార్త: ప్రజల బలం తమ పార్టీకే ఉందని ఎవరు ఎన్ని కుట్రలు చేసినా వైకాపా ఎలాంటి నష్టం వాటిల్లదని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. రేణిగుంట మండలం గురవరాజుల పల్లెలో గురువారం రెండో రోజు జరిగిన గడప గడపకు ఎమ్మెల్యే కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది. ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డితో పాటు స్థానిక సర్పంచ్ సైనాజబి, ఆమె శ్రీవారు రహీం ఇంటింటికి తిరిగారు. ప్రజలు స్పందిస్తున్న తీరుకు ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలు, మహిలలు ఆయనకి ఎదురేగి సాదరంగా ఆహ్వానిస్తూ మంగళ హారతులు పట్టారు. ప్రతి ఇంటి వద్ద ఆగి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నవరత్నాల ద్వారా పొందుతున్న లబ్ధిని తెలుసుకున్నారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు తక్షణ మంజూరు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అధికారులైనా, ప్రజాప్రతినిధులైన అంతా ప్రజా సేవకులేనన్నారు. ఎమ్మెల్యేతో పాటు గడప గడపకు తిరిగిన వారిలో గురవరాజుపల్లి సర్పంచ్ సైనబజి, ఎంపీటీసీ భాస్కరయ్య, ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత, జడ్పీటీసీ సంధ్యారాణి, రేణిగుంట పట్టణ వైకాపా అధ్యక్షుడు ప్రభాకర్, రేణిగుంట సర్పంచ్ నాగేషం, తూకివాకం సర్పంచ్ మునిశేఖర్‌రెడ్డి, ఆర్ మల్లవరం సర్పంచ్ బాబ్జి రెడ్డి, కో-ఆప్షన్ మెంబరు సుభాన్‌రాజా, వైకాపా ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు అబ్దుల్‌ఖాదర్, పట్టణ వైకాపా వైస్ ప్రెసిడెంట్ షబ్బీర్ అహ్మద్, సీనియర్‌నేతలు దయాకర్‌రెడ్డి, యోగేశ్వర్‌రెడ్డి, స్థానిక పంచాయతీ నేతలు రహీం, శంకర్‌రెడ్డి, రహంతుల్లా, శ్రీనివాసులు, బాబు సాహెబ్ తదితరులు ఉన్నారు.

చెరువులో దూకి వృద్ధురాలు ఆత్మహత్య !

గుడుపల్లె, ఆగస్టు 18 ప్రభాతవార్త : మండలంలోని తమిళనాడు సరిహద్దు ఒఎన్ కొత్తూరు చెరువులో పడి ఓ వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి ఎస్సై రామాంజనేయులు, కుటుంబీకుల కథనం మేరకు వివరాలిలా.. తమిళనాడు రాష్ట్రం వేపనపల్లికి చెందిన నారాయణశెట్టి భార్య కౌసల్య (62) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండేదన్నారు. గురువారం ఉదయం ఇంటి నుంచి వచ్చేసిన ఈమె అదృశ్యమైందన్నారు. కుటుంబీకులు చుట్టుపక్కల గాలించినా ఫలితం లేదన్నారు. గురువారం మధ్యాహ్నం ఓఎన్ కొత్తూరు చెరువులో ఓ మహిళ మృతదేహం తేలియాడడంతో గ్రామస్తులు గుర్తించి గుడుపల్లె పోలీసులకు సమాచారం అందించారన్నారు. అయితే మృతదేహం కౌసల్యదేనని గుర్తించినట్లు తెలిపారు. మృతురాలి మరిది రఘునాథ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహంను పంచనామా నిమిత్తం కుప్పం ఆస్పత్రికి తరలించారు.

ప్రసూతి ఆస్పత్రిని..నగరపాలక సంస్థ కార్యాలయంగా మార్చొద్దు !

-ఆస్పత్రి అవసరాలకే వినియోగించాలి: టిడిపి నిరసన

తిరుపతి,ఆగస్టు 18ప్రభాతవార్త: తిరుపతిలో ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి భవనాలను తాత్కాలిక నగరపాలకసంస్థ కార్యాలయానికి వినియోగించుకునేలా ప్రయత్నాలు మానుకోవాలని,ప్రసూతి ఆస్పత్రినే నిర్వహించాలని తెలుగుదేశం నాయకులు డిమాండ్ చేశారు. తిరుపతి నగరానికేగాక రాయలసీమ జిల్లాలకే మహిళలకు, గర్భిణులకు అవసరమైన వైద్యచికిత్సలకు అత్యాధునిక వైద్యసౌకర్యాలు సమకూర్చిన ఆస్పత్రిని ఇప్పుడు మార్పుచేయడం మంచిదికాదన్నారు. నగరపాలకసంస్థ కార్యాలయాన్ని తాత్కాలికంగా ఇంకా మంచి భవనాల్లోకి మార్పుచేయవచ్చని అయితే ప్రసూతి ఆస్పత్రి భవనాలను ఎందుకు తీసుకోవాలని మండిపడ్డారు. విలువైన వైద్యపరికరాలు, పడకలు ఉన్న ఆస్పత్రిని ఇలా మరోచోటికి తరలించాలని చూడటం అధికార పార్టీ నాయకులు, అధికారుల అవివేకమన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రసూతి ఆస్పత్రికి మెరుగైన వైద్యపరికరాలు, పిజి వైద్యసీట్లు రానున్న సమయంలో ఆస్పత్రిని నిర్వీర్యం చేయడం మంచిదికాదన్నారు. ఈ ప్రయత్నాలను వైకాపా నాయకులు, నగరపాలక సంస్థ అధికారులు మానుకోవాలని టిడిపి శ్రేణులు పెద్దఎత్తున గురువారం ఉదయం నగరపాలకసంస్థ కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం నగరపాలకసంస్థ కమిషనర్ అనుపమఅంజలికి వినతిపత్రం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో టిడిపి ఇన్‌ఛార్జిలు ఎం.సుగుణమ్మ, నరసింహయాదవ్, సూరాసుధాకర్‌రెడ్డి, నగరకమిటీ అధ్యక్షుడు వట్టికుంట శంకర నారాయణ, పార్లమెంట్ నియోజకవర్గ మీడియాకోఆర్డినేటర్ శ్రీధర్‌వర్మ, కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ, రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్‌రమణ, తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు, రాష్ట్ర,జిల్లా పార్టీ కమిటీ నాయకులు బ్యాంకు శాంతమ్మ,రామ్మూర్తిరాయల్, హేమంత్‌రాయల్, ఆనంద్‌గౌడ్, రుద్రకోటి సదాశివం, కుమారమ్మ, మునిశేఖర్‌రాయల్, వేణుగోపాల్‌నాయుడు,కరాటే చంద్ర, సందీప్, రేవతి, విశ్వనాథ్, మునిరామయ్య, లత, యశోదమ్మ, అనిత,నాగమణి, శ్రీనివాస్‌యాదవ్, హేమ, సుజాత, గీత, సుబ్బుయాదవ్, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం స్మార్ట్ సిటీ భవన నిర్మాణానికి భూమిపూజ

-ఏర్పాట్లకు సిద్ధం చేయాలని మేయర్ డాక్టర్ శిరీష ఆదేశం

తిరుపతి కార్పొరేషన్, ఆగష్టు18 ప్రభాతవార్త: స్మార్ట్ సిటీ కార్పొరేషన్ భవన నిర్మాణానికి ఆదివారం భూమిపూజ చేయనున్నట్లు తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష తెలిపారు. భూమిపూజకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని మేయర్ అధికారులు ఆదేశించారు. అత్యాధునిక సదుపాయాలతో స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ భవన నిర్మాణంపై గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. తిరుపతి స్మార్ట్‌సిటీ కార్పొరేషన్, సిటీ ఆపరేషన్ సెంటర్ భవన నిర్మాణంకు సంబంధించి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. స్మార్ట్‌సిటీ నిధులతో నిర్మించే భవనానికి ఆగష్టు 21న ఉదయం భూమిపూజ జరగనున్నదని, త్వరగా ఏర్పాట్లు చేయాలన్నారు. భూమిపూజకు రాజకీయ ప్రముఖులు విచ్చేయను న్నారని, ఎలాంటి ఇబ్బందులు కలగకుంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్‌రెడ్డి, ముద్రనారాయణ, అదనపు కమీషనర్‌సునీత, హెల్త్ ఆఫీసర్ హరికృష్ణ, ఇంజనీర్లు పాల్గొన్నారు.

కర్నాటక ప్రముఖులకు.. వైవి పలకరింపు

తిరుమల,ఆగస్టు 18ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవారి దర్శనార్థం గురువారం రాత్రి తిరుమలకు చేరుకున్న కర్నాటక ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మై, మాజీ సిఎం యద్యూరప్పకు టిటిడి వసతి కల్పన విభాగం డిప్యూటీ ఈఓ పి.హరీంద్ర నాథ్ పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. జిఎంఆర్ అతిథి గృహంలో వీరిని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఇద్దరినీ శ్రీవారి ప్రతిమతో సత్కరించారు.

శబరిమలై అయ్యప్ప.. మొక్కులు తీర్చుకోనున్న మంత్రి

తిరుపతి,ఆగస్టు 18ప్రభాతవార్త: రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి అనుచరులతో అయ్యప్ప మాల ధరించి శబరిమలైకు బయలుదేరారు. గురువారం మధ్యాహ్నం భక్తితో అయ్యప్పకు ఇరుముడులు కట్టుకుని అందరూ కలసి రైల్లో తిరుపతి నుంచి శబరిమలైకు బయలుదేరారు. శుక్రవారం ఉదయం వీరంతా శబరికి చేరుకుని దీక్షలో భాగంగా ఇరుముడులు సమర్పించుకుంటారు.

సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం

- తిరుపతి ఫాస్టర్స్ ఫెలోషిఫ్ అధ్యక్షులు పాస్టర్ అరుల్ అరుసు

తిరుపతి కలెక్టరేట్, ఆగష్టు 18 ప్రభాతవార్త : సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని తిరుపతి ఫాస్టర్స్ ఫెలోషిఫ్ అధ్యక్షులు, సీనియర్ అధ్యక్షులు పాస్టర్ అరుల్ అరుసు తెలిపారు. జగన్ తన మ్యానిఫెస్టోలో మతాలకతీతంగా పూజారులు, ఇమామ్‌లు, పాస్టర్లకు గౌరవ వేతనం తమ ప్రభుత్వం చెల్లిస్తుందని జీవో విడుదల చేయడం జరిగింది. విజయవాడలో ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ శాఖామంత్రి అంజద్ భాషా అర్హులైన పాస్టర్లకు గౌరవ వేతనం ప్రారంభించి విడుదల చేసి చర్చిపై బ్యాంకు అకౌంట్ ఉన్న వారికి రూ. 5,196లు, పాస్టర్లకు వారి చర్చి ఖాతాల్లో రూ.5వేలు జమచేయడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం అరుల్ అరుసు అధ్యక్షతన తిరుపతి షెకీనా చర్చిలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సీఎం జగన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అరుల్ అరుసు మాట్లాడుతూ గౌరవ వేతనం ఇచ్చి పేద పాస్టర్లను ఆదుకోవడం మనస్సున మహారాజు సీఎం జగన్మోహన్‌రెడ్డి అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రెవ.జైపాల్, పాస్టర్ పీటర్, పాస్టర్ సాగేయు, దిలీప్‌కుమార్, దేవర్ జాన్, మోసస్, సువార్త రాజు, అజరయ్య, స్టీఫెన్, జెర్మీయా, తదితరులు పాల్గొని సీఎం జగన్ ఆయురోగ్యాలు బాగుండాలని, రాష్ట్రాభివృద్ధి వాయువేగంతో ముందుకు పోవాలని అరుల్ అరసు బృందం ప్రత్యేక పార్థనలు చేశారు.

ఆయుర్వేద ఆస్పత్రిలో..మెరుగైన వైద్యం

తిరుపతి,ఆగస్టు 18ప్రభాతవార్త : తిరుపతిలోని ఎస్వీ ఆయుర్వేద ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్యంఅందించాలని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి వైద్యులకు సూచించారు. ఆయుర్వేదంలో మరింత నమ్మకంతో రోగులకు సేవలందిం చాలన్నారు. గురువారం ఎస్వీ ఆయుర్వేద ఆస్పత్రిని ఇఓ ధర్మారెడ్డి సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్యసేవలు, వైద్యపరికరాల అవసరం తదితర వివరాలను ఆస్పత్రి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

సూళ్లూరుపేటలో కృష్ణాష్టమి వేడుకలు

సూళ్లూరుపేట, ఆగస్టు 18 ప్రభాతవార్త : సూళ్లూరుపేట పట్టణంలోని రవీంద్ర భారతి, టైనీటాట్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూళ్లలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రభారతి, టైనీటాట్స్ స్కూళ్లలో చిన్నారులు రాధాకృష్ణుల వేషధారణ, చిన్నికృష్ణుడి వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమంలో టైనీటాట్స్ స్కూల్ అధినేత వేనాటి ధనంజయరెడ్డి, రవీంద్రభారతి స్కూలు ప్రిన్సిపాల్ రెడ్డి ప్రవీణ్‌కుమార్‌లో పాల్గొన్నారు.

బ్లూమింగ్ బడ్స్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

-ఉట్టు కొట్టి అలరించిన చిన్ని కృష్ణులు గోపికలు

చంద్రగిరి, ఆగస్టు 18 ప్రభాతవార్త: స్థానిక ఆర్ఎఫ్ రోడ్డులోని బ్లూమింగ్ బడ్స్ స్కూల్లో గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు పాఠశాల చైర్మన్ బి.హితేంధ్రనాథ్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకుని చిన్నారులు చిన్నికృష్ణులు, గోపికలు వేషధారణలతో అలరించారు. పాఠశాల ఆవరణలో చిన్నికృష్ణుడు ఉట్టును కొట్టే వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు. చిన్నికృష్ణుడు, గోపికల విన్యాసాలు అలరించాయి. అదేవిధంగా శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో పాఠశాల హెచ్ఎం జమీల్ భాషా ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణ వస్త్రధారణలో ఉట్టుకొట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డీన్ విజయ్‌కుమార్, ఏఓ కిషోర్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విద్య,ఉద్యోగ ప్రధాత చక్రవర్తిరెడ్డి : వైవి సుబ్బారెడ్డి

- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

తిరుపతి కలెక్టరేట్, ఆగష్టు 18 ప్రభాతవార్త : విద్యతో పాటు ఉద్యోగ భద్రత కల్పించే ఏకైక వ్యక్తి ఎస్‌డీహెచ్ఆర్ విద్యా సంస్థల అధినేత చక్రవర్తిరెడ్డి అని టీటీడీ ఛైర్మన్ వై.వి సుబ్బారెడ్డి తెలిపారు. స్థానిక మహతి ఆడిటోరియంలో గురువారం ఎస్‌డీ హెచ్ఆర్ వార్షికోత్సం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీటీడీ ఛైర్మన్ వై.వి సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, ఎస్‌డీహెచ్ఆర్ విద్యా సంస్థల అధినేత చక్రవర్తిరెడ్డి హాజరయ్యారు. వై.వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎస్‌డీహెచ్ఆర్ విద్యా సంస్థలు మొదట 129 విద్యార్థులతో ప్రారంభమై నేడు వేలాది మంది విద్యార్థిని, విద్యార్థులు చదువుకుంటున్నారని, అలాగే నూటికి 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నాడు తండ్రి, నేడు తనయుడు చక్రవర్తిరెడ్డి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సాయం అందిస్తున్నారని చెప్పారు. అనంతరం భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్‌డీహెచ్ఆర్ విద్యా సంస్థల్లో చదువుకున్న విద్యార్థినీ, విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరు అన్నారు. ఎస్‌డీహెచ్ఆర్ విద్యా సంస్థల అధినేత చక్రవర్తిరెడ్డి మాట్లాడుతూ వై.వి సుబ్బారెడ్డి టీటీడీ బోర్డు ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి వైభవాన్ని ప్రపంచ వ్యాప్తంగా వ్యాపింప చేస్తున్నారని కొనియాడారు. అంతకు ముందు విద్యార్థినీ, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉషా, టీచింగ్, నాన్ టీచింగ్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

గణనాధుని సన్నిధిలో జడ్పీ ఛైర్మన్

కాణిపాకం, ఆగస్టు 17 ప్రభాతవార్త: జిల్లా పరిషత్ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు గురువారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆయనకు వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. జడ్పీ ఛైర్మన్ వెంట ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కుంభాభిషేకంను విజయవంతం చేయాలి:

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగనున్న ప్రధాన ఆలయ కుంభాభిషేకం కార్యక్రమంకు భక్తులు పెద్దఎత్తున విచ్చేసి విజయవంతం చేయాల